# బీపీ, షుగర్‌లానే కేన్సర్‌కూ మాత్రలు

## భవిష్యత్తులో మందులతోనే నియంత్రణ

- మరో ఐదారేళ్లలో అందుబాటులోకి
- ఒకే పిల్‌తో కేన్సర్ కారకాల నాశనం
- వ్యాక్సిన్లతో 95 శాతం కేన్సర్ల నిరోధం
- రెండు తెలుగు రాష్ట్రాలతో కలిసి పని చేస్తాం
- కేన్సర్ స్క్రీనింగ్, చికిత్స ప్రణాళికలు అందజేస్తాం
- ప్రముఖ ఆంకాలజిస్టు నోరి దత్తాత్రేయుడు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ రోగులకు శుభవార్త. మహమ్మారి సోకిందని ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఇక ఉండకపోవచ్చు. బీపీ, షుగర్ మాదిరిగానే కేన్సర్‌ను కూడా అదుపులో పెట్టుకోవచ్చు. ఆ రకం మందులు మరో ఐదారేళ్లలో మన దేశానికి రానున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఆంకాలజిస్టు ప్రొఫెసర్ నోరి దత్తాత్రేయుడు ఈ విషయాలను వెల్లడించారు. ఈ రకం మందులు ఇప్పటికే కొన్ని వచ్చాయని, మరికొన్ని ఐదేళ్లలో రాబోతున్నాయని తెలిపారు. ఈ రకం మందులపై ఇప్పటికే శాస్త్రవేత్తలు పరిశోధనలు పూర్తి చేశారని, మన దేశ మార్కెట్‌లోకి రావడం ఒక్కటే మిగిలి ఉందని వివరించారు. హైదరాబాద్‌లోని విస్టా ఇమేజింగ్ సెంటర్లో ఆదివారం ఆయన 'ఇలాస్టోగ్రఫీ ఆఫ్ లివర్' యంత్ర పరికరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కేన్సర్ నిరోధానికి వస్తున్న, రానున్న ఆధునిక చికిత్సలు, మందుల వినియోగాలను వివరించారు. 'కేన్సర్‌పై ఏడాదికోసారి మందులు అందుబాటులోకి వస్తున్నాయి. మున్ముందు, ఈ వ్యాధిని దీర్ఘకాలిక వ్యాధి మాదిరిగా మార్చి చికిత్సలు అందించే మందులు మార్కెట్లోకి రాబోతున్నాయి. అంటే, ఇప్పుడు మనం మందుల ద్వారా బీపీ, షుగర్‌లను ఎలా అదుపులో పెట్టుకుంటున్నామో.. అదే విధంగా కేన్సర్‌ను కూడా మందులతోనే నియంత్రించవచ్చు. ఈ రకం మందులు ప్రస్తుతం అమెరికా వంటి విదేశాల్లో ఉన్నాయి. వాటిని మన దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం" అని వివరించారు. ఐదేళ్ల, పదేళ్లకు ఒకసారి కేన్సర్ పరీక్షలు చేయించుకుంటూ, దాని తీవ్రతను తెలుసుకుంటూ, మందుల పరిమాణాలను మార్చుకుంటూ చికిత్స తీసుకుంటే కేన్సర్ అదుపులో ఉంటుందని తెలిపారు. కేన్సర్ కారకాలు అసలు కణజాలంలోకి ప్రవేశించకుండా ముందుగానే పసిగట్టి, అక్కడికక్కడే వాటిని నిరోధించే మరో రకం చికిత్సా విధానాలు, మందులు కూడా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఒక పిల్ వేసుకుంటే ఉపరితలంపై వచ్చే కేన్సర్ కారకాలను నాశనం చేయవచ్చునని, కణాలపై కేన్సర్ కారకాలు పడకుండా నియంత్రించగలిగితే ఇక కేన్సర్ బారిన పడే సమస్యే ఉండదని, ఆ దిశగా చేసిన పరిశోధనలు విజయవంతం అయ్యాయని చెప్పారు.

### మహమ్మారిగా బ్రెస్ట్ కేన్సర్!

మన దేశంలోని మహిళల్లో రొమ్ము కేన్సర్ సర్వైకల్ కేన్సర్ కంటే శరవేగంగా పరుగులు తీస్తోందని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు చెప్పారు. 'రెండేళ్ల కిందట సర్వైకల్ కేన్సర్ ప్రథమ స్థానంలో ఉండేది. ఇప్పుడు రొమ్ము కేన్సర్ దాని స్థానాన్ని ఆక్రమించేసింది. అదే సమయంలో, సర్వైకల్ కేన్సర్లు ఇప్పుడు కొంతమేర తగ్గిపోయాయి. ప్రస్తుతం రోజుకు 200 మంది రొమ్ము కేన్సర్‌తోనే మరణిస్తున్నారు' అని తెలిపారు. మన దేశంలో బ్రెస్ట్ (రొమ్ము), సర్వైకల్ (గర్భాశయ ముఖద్వారం), కొలరెక్టల్ (పెద్దపేగులు), ఓరల్ (నోరు), లంగ్ (ఊపిరితిత్తుల) కేన్సర్లు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలో ఏటా 13 లక్షల కేన్సర్ కేసులు నమోదవుతున్నాయని, అయితే, వ్యాక్సిన్ల ద్వారా 95 శాతం కేన్సర్లను ముందుగానే నియంత్రించడానికి ఆస్కారం ఉందని వివరించారు. 'ప్రస్తుతం కాలేయ కేన్సర్లు బాగా పెరిగిపోతున్నాయి. మందు తాగడం, దీర్ఘకాలిక హెపటైటిస్ బి, హెపటైటిస్ సి కారణంగా కాలేయ కేన్సర్లు విస్తృతమవుతున్నాయి. కేన్సర్ కారకాలను త్వరగా గుర్తించి చికిత్సలు తీసుకుంటే ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా కాలేయ కేన్సర్లను ముందుగానే గుర్తించి చికిత్సలు తీసుకునే అవకాశం ఉంది. ఈ ప్రయత్నాలను మేం ఐదేళ్ల కిందటే అమెరికాలో ప్రారంభించాం. దాంతో, ఇప్పుడు అక్కడ కేన్సర్ అదుపులో ఉంది. ప్రస్తుతం నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ కూడా పెరుగుతోంది" అని ఆయన వివరించారు.

### ముదిరిన తర్వాతే..

మన దేశంలో కేన్సర్లను ముందుగా గుర్తించడం లేదని, వైద్యుల వద్దకు వచ్చేసరికే జబ్బు ముదిరిపోయి ప్రాణాపాయం కలుగుతోందని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు చెప్పారు. ముందుగానే గుర్తిస్తే 90 శాతం నివారించడానికి ఆస్కారముంటుందని తెలిపారు. 'కేన్సర్ వస్తే మరణమే శరణ్యం కాదు. దానిని నయం చేసే చికిత్స ఉంది. కానీ, చివర దశలో వైద్యుల వద్దకు వస్తున్నారు. దీంతో ప్రాణాపాయం తప్పడం లేదు' అని వివరించారు.

### ప్రభుత్వాలకు స్క్రీనింగ్, చికిత్స ప్రణాళిక

2020 నాటికి కేన్సర్లను తగ్గించే స్క్రీనింగ్, చికిత్స ప్రణాళికలను రెండు తెలుగు రాష్ట్రాల (ఏపీ, తెలంగాణ) ప్రభుత్వాలకు అందజేయనున్నట్లు నోరి దత్తాత్రేయుడు చెప్పారు. ప్రభుత్వాలతో కలిసి కేన్సర్లను తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. కొన్ని రకాల కేన్సర్ నివారణ ప్రణాళికలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి అందజేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం కేన్సర్‌కు అనేక దశల్లో చికిత్సలు జరుగుతున్నాయని, దాంతో, చాలామంది ముందుకు రావడం లేదని, దీనిని నివారించడానికి ఒకే ఒక దశలో సులువైన స్క్రీనింగ్, చికిత్సలు నిర్వహించే బృహత్తర ప్రణాళికలను తాము ప్రభుత్వం ముందు ఉంచబోతున్నామని వివరించారు. ఏడాదికి ఒకసారి ఈ చికిత్సలు తీసుకుంటే సరిపోతుందన్నారు. దీనిని పేద వర్గాలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నామన్నారు. కేన్సర్ చికిత్సలు పేద వారికి కూడా అందుబాటులోకి వస్తేనే జబ్బును అందరూ సత్వరం చికిత్సలు తీసుకునేందుకు ఆస్కారముందన్నారు. కేన్సర్ బాధితులను ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ వంటి పథకాలు రావాల్సిన అవసరముందని డాక్టర్ నోరి అభిప్రాయపడ్డారు.

# క్యాన్సర్‌కు బెదరొద్దు

- మధుమేహం, అధిక రక్తపోటు తరహాలో క్యాన్సర్‌కు మందులు
- నోరి దత్తాత్రేయుడు వెల్లడి

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్: మధుమేహం, అధిక రక్తపోటుల మాదిరే క్యాన్సర్‌ను నియంత్రించి జీవిత కాలాన్ని పొడిగించుకునే మందులు అందుబాటులోకి వచ్చాయని ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్తాత్రేయుడు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో పూర్తిస్థాయిలో ఇవి అందరికీ చేరువ కానున్నాయని చెప్పారు. లుకేమియాను అదుపుచేసేందుకు గ్లీవాక్, ఊపిరితిత్తుల క్యాన్సర్ నియంత్రణకు టార్సీవా వంటి మందులు అమెరికాతోపాటు భారత్‌లోనూ లభిస్తున్నాయన్నారు. మిగతా క్యాన్సర్లకు సంబంధించి మాలిక్యులర్ అడ్వాన్సెస్ (పరమాణు పురోగమన) శోధనలు జరుగుతున్నాయన్నాయని దత్తాత్రేయుడు చెప్పారు. హైదరాబాద్, బంజారాహిల్స్ రోడ్ నెం.10లో విస్టా ఇమేజెస్ ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటుచేసిన ఎమ్మార్ ఎలక్ట్రోగ్రఫీ, అల్ఫా ఫాస్ట్ అండ్ లో డోస్-500 స్లైస్-4డి డైనమిక్ సీటీ స్కానర్లను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. వీటితో పాటు దేశంలోనే తొలిసారిగా పీడియాట్రిక్ హెమటాలజీ కేంద్రాన్ని ప్రారంభించారు. క్యాన్సర్‌ను మొదటిదశలోనే గుర్తించే ఈ యంత్రాలను దక్షిణ భారత్‌లోనే తొలిసారిగా ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో దత్తాత్రేయుడు మాట్లాడారు. క్యాన్సర్ వల్ల చనిపోతామనే భయాందోళనల నుంచి రోగులు ముందుగా బయటకు రావాలని సూచించారు. క్యాన్సర్ నాలుగోదశలో ఉన్న రోగుల జీవితకాలాన్ని సైతం ఆధునిక ఔషధాల ద్వారా అయిదు నుంచి పదేళ్ల వరకు పెంచవచ్చన్నారు. సంబంధిత పరిశోధనలు కొలిక్కి వచ్చాయన్నారు. పద్మశ్రీ పురస్కారం స్వీకరించాక తొలిసారి హైదరాబాద్ వచ్చిన ఆయన ఇంకా ఏమన్నారంటే...

ఆదివారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న నోరి దత్తాత్రేయుడు. చిత్రంలో విస్టా ఇమేజెస్ ఆసుపత్రి వైద్యులు

### సెర్విక్స్ క్యాన్సర్ స్థానంలో రొమ్ము క్యాన్సర్

భారత్, అమెరికాలలో ప్రస్తుతం రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్న మహిళల సంఖ్య అధికంగా ఉంది. గతంలో భారత్‌లో గర్భాశయ ముఖద్వార (సెర్విక్స్) క్యాన్సర్ బాధితులు ఎక్కువగా ఉండేవారు. ఇప్పుడు ఆ స్థానాన్ని రొమ్ము క్యాన్సర్ ఆక్రమించింది. హెపటైటిస్ బి, సి వైరస్‌ల కారణంగా వచ్చే క్యాన్సర్లు దేశంలోనే కాదు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోనూ కనిపిస్తున్నాయి. రోగం ముదిరాక చాలామంది వైద్యుల వద్దకు వస్తున్నారు, దీనివల్ల మరణాలు సంభవిస్తున్నాయి. ఈ క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తిస్తే 90 శాతం నివారించే అవకాశం ఉంటుంది. రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లను ముందే గుర్తిస్తే 95 శాతం వరకు నివారించే వీలుంటుంది. క్యాన్సర్‌కు సంబంధించిన కొన్ని మాత్రలు అమెరికాలో కన్నా భారత్‌లోనే చౌకగా లభిస్తున్నాయి. అవి ఇంకా తక్కువ ధరకు అందుబాటులోకి రావాలి.

గత 50 ఏళ్లలో అమెరికాలో క్యాన్సర్‌ను చాలా వరకు అదుపుచేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ చట్టం తెచ్చారు. ఇందులో భాగంగా ఏ కారణంగానైనా ఆసుపత్రికి వచ్చే మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖద్వార కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించి పంపాలి. దీనివల్ల ప్రాథమిక దశలోనే వారికి క్యాన్సర్ గురించి తెలిసే వీలుంటుంది. ఈ కసరత్తు అద్భుత ఫలితాలిచ్చింది. 2 లక్షల వరకూ ఉన్న కేసుల సంఖ్య ప్రస్తుతం ఏకంగా 16 వేలకు దిగివచ్చింది. కాని భారత్‌లో ప్రస్తుతం రోజూ 200ల మంది మహిళలు క్యాన్సర్ కారణంగా కన్నుమూస్తున్నారు. దీనిపై ప్రభుత్వాలు, ప్రైవేటుసంస్థలు దృష్టి పెట్టాలి.

# కాలేయ కేన్సర్ తెలుగు రాష్ట్రాల్లో అధికం

**ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు**

- జీవన శైలి, ఆహారపు అల వాట్లు మారాలి
- పొగాకు ఉత్పత్తులు, ఆల్కహాల్ వినియోగం తగ్గాలి
- గర్భాశయ కేన్సర్‌తో పోటీపడుతున్న రొమ్ము కేన్సర్
- క్షేత్రస్థాయిలో ప్రభుత్వమే పరీక్షలు నిర్వహించాలి
- అమెరికాలోకంటే భారత్‌లోనే మందులు చౌక
- 'విస్టా ఇమేజింగ్ సెంటర్'లో ఎంఆర్ ఎలాస్ట్రోగ్రఫీ ప్రారంభం

ఆదివారం రాత్రి హోటల్ ఫార్చ్యూన్ కత్రియాలో విస్టా ఇమేజింగ్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్ ఎలాస్ట్రోగ్రఫీ అవగాహన సదస్సులో ప్రముఖ అంకాలజిస్ట్ నోరి దత్తాత్రేయుడు, నిమ్స్ మాజీ డైరెక్టర్ కాకర్ల సుబ్బారావులను సత్కరించి ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం. చిత్రంలో విస్టా ఇమేజింగ్ సెంటర్ సీఈవో గోపీకృష్ణ, చీఫ్ రేడియాలజిస్ట్ విజయ భాస్కర్, డైరెక్టర్ డాక్టర్ వైఎస్ అరుణ్‌కుమార్‌రెడ్డి.

సాక్షి, హైదరాబాద్: ఇతర దేశాలతో పోలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే కాలేయ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పేర్కొన్నారు. ఇక్కడ హెపటైటిస్ బీ, సీ కారక వైరస్ ఎక్కువగా ఉండటం, అధికంగా ఆల్కహాల్‌ను వినియోగించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. బాధితుల్లో చాలా మంది వ్యాధి ముదిరిన తర్వాత వైద్యులను ఆశ్రయించడం వల్ల ఏమీ చేయలేకపోతున్నారని అన్నారు. జీవనశైలితోపాటు ఆహారపు అలవాట్లను మార్చుకోవడం వల్ల కాలేయ కేన్సర్ రాకుండా జాగ్రత్తపడవచ్చని ఆయన సూచించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో 'విస్టా ఇమేజింగ్ మెడికల్ సెంటర్'లో కొత్తగా ఏర్పాటు చేసిన అధునాతన 'ఎంఆర్ ఎలాస్ట్రోగ్రఫీ' యంత్ర పరికరాన్ని ఆదివారం నోరి దత్తాత్రేయుడు ఆవిష్కరించారు. విస్టా ఇమేజింగ్ సెంటర్ సీఈవో గోపీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ వైఎస్ అరుణ్‌కుమార్‌రెడ్డి, చీఫ్ రేడియాలజిస్ట్ డాక్టర్ విజయ్‌భాస్కర్ నోరి, పీడియాట్రిక్ హెమటాలజిస్ట్ డాక్టర్ పరిణీతతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కేన్సర్‌పై అనేక పరిశోధనలు జరుగుతున్నాయని, ఏటా కొత్తగా అనేక రకాల మందులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణమవుతున్న కణాలను చంపే 'టోర్సివా' మాత్ర అందుబాటులోకి వచ్చిందన్నారు. అయితే అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే కేన్సర్ మందుల ధరలు భారత్‌లోనే తక్కువగా ఉన్నట్లు నోరి తెలిపారు. అయితే దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ధరలు ఇంకా తగ్గాల్సిన అవసరముందన్నారు. నోరు, గొంతు, ఊపిరితిత్తుల కేన్సర్‌కు పొగాకు ఉత్పత్తుల వినియోగమే ప్రధాన కారణమని, గుట్కా, సిగరెట్, బీడీ వంటి వాటికి దూరంగా ఉండటం ఉత్తమమని తెలిపారు.

### బీపీ, షుగర్‌లాగే కేన్సర్..

బీపీ, షుగర్‌లాగే కేన్సర్ కూడా సర్వసాధారణమైనదని నోరి వివరించారు. ''దేశంలో ఏటా 13 నుంచి 15 లక్షల మంది కేన్సర్ వ్యాధి బారిన పడుతున్నారు. ఒకప్పుడు కేన్సర్ వస్తే చావు తప్పదని భావించేవారు. నేడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కేన్సర్ రాకుండా ఉండేందుకు ముందస్తు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. అంతే కాదు మందులతో బీపీ, షుగర్ మాదిరే కేన్సర్‌ను కూడా నియంత్రించి, జీవితకాలాన్ని పెంచుకునే అవకాశముంది. అమెరికాలో ఇప్పటికే ఈ తరహా వైద్యసేవలు ఉన్నాయి. త్వరలో భారత్‌లోనూ అందుబాటులోకి వస్తాయి'' అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఇప్పటివరకు గర్భాశయ ముఖద్వారా కేన్సర్లే ఎక్కువగా నమోదయ్యేవని, కానీ ఇప్పుడు రొమ్ము కేన్సర్ కేసులు సర్వసాధారణంగా మారిపోయాయని నోరి దత్తాత్రేయుడు తెలిపారు. ''దేశంలో నిత్యం 200 మంది మహిళలు రొమ్ము కేన్సర్‌తో చనిపోతున్నారు. 50 ఏళ్లు దాటిన ప్రతి మహిళ విధిగా 'మమ్మోగ్రామ్' పరీక్షలు చేయించుకోవాలి. గర్భాశయ కేన్సర్ సోకకుండా ఉండేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలి. కేన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే నయం చేయడం చాలా సులువు. క్షేత్రస్థాయిలో మహిళలకు ప్రభుత్వమే పరీక్షలు నిర్వహించడం ఒక్కటే దీనికి పరిష్కారం'' అని నోరి సూచించారు. ఇంట్లో ఒక్కరు కేన్సర్ బారినపడినా ఆ ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లోనూ కేన్సర్ విభాగాలను అభివృద్ధి పరిచి వైద్య సేవలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాలకు సూచించారు.


# బీపీ, షుగర్‌లానే కేన్సర్‌కూ మాత్రలు

## భవిష్యత్తులో మందులతోనే నియంత్రణ

- మరో ఐదారేళ్లలో అందుబాటులోకి
- ఒకే పిల్‌తో కేన్సర్ కారకాల నాశనం
- వ్యాక్సిన్లతో 95 శాతం కేన్సర్ల నిరోధం
- రెండు తెలుగు రాష్ట్రాలతో కలిసి పని చేస్తాం
- కేన్సర్ స్క్రీనింగ్, చికిత్స ప్రణాళికలు అందజేస్తాం
- ప్రముఖ ఆంకాలజిస్టు నోరి దత్తాత్రేయుడు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ రోగులకు శుభవార్త. మహమ్మారి సోకిందని ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఇక ఉండకపోవచ్చు. బీపీ, షుగర్ మాదిరిగానే కేన్సర్‌ను కూడా అదుపులో పెట్టుకోవచ్చు. ఆ రకం మందులు మరో ఐదారేళ్లలో మన దేశానికి రానున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఆంకాలజిస్టు ప్రొఫెసర్ నోరి దత్తాత్రేయుడు ఈ విషయాలను వెల్లడించారు. ఈ రకం మందులు ఇప్పటికే కొన్ని వచ్చాయని, మరికొన్ని ఐదేళ్లలో రాబోతున్నాయని తెలిపారు. ఈ రకం మందులపై ఇప్పటికే శాస్త్రవేత్తలు పరిశోధనలు పూర్తి చేశారని, మన దేశ మార్కెట్‌లోకి రావడం ఒక్కటే మిగిలి ఉందని వివరించారు. హైదరాబాద్‌లోని విస్టా ఇమేజింగ్ సెంటర్లో ఆదివారం ఆయన 'ఇలాస్టోగ్రఫీ ఆఫ్ లివర్' యంత్ర పరికరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కేన్సర్ నిరోధానికి వస్తున్న, రానున్న ఆధునిక చికిత్సలు, మందుల వినియోగాలను వివరించారు. 'కేన్సర్‌పై ఏడాదికోసారి మందులు అందుబాటులోకి వస్తున్నాయి. మున్ముందు, ఈ వ్యాధిని దీర్ఘకాలిక వ్యాధి మాదిరిగా మార్చి చికిత్సలు అందించే మందులు మార్కెట్లోకి రాబోతున్నాయి. అంటే, ఇప్పుడు మనం మందుల ద్వారా బీపీ, షుగర్‌లను ఎలా అదుపులో పెట్టుకుంటున్నామో.. అదే విధంగా కేన్సర్‌ను కూడా మందులతోనే నియంత్రించవచ్చు. ఈ రకం మందులు ప్రస్తుతం అమెరికా వంటి విదేశాల్లో ఉన్నాయి. వాటిని మన దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం" అని వివరించారు. ఐదేళ్ల, పదేళ్లకు ఒకసారి కేన్సర్ పరీక్షలు చేయించుకుంటూ, దాని తీవ్రతను తెలుసుకుంటూ, మందుల పరిమాణాలను మార్చుకుంటూ చికిత్స తీసుకుంటే కేన్సర్ అదుపులో ఉంటుందని తెలిపారు. కేన్సర్ కారకాలు అసలు కణజాలంలోకి ప్రవేశించకుండా ముందుగానే పసిగట్టి, అక్కడికక్కడే వాటిని నిరోధించే మరో రకం చికిత్సా విధానాలు, మందులు కూడా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఒక పిల్ వేసుకుంటే ఉపరితలంపై వచ్చే కేన్సర్ కారకాలను నాశనం చేయవచ్చునని, కణాలపై కేన్సర్ కారకాలు పడకుండా నియంత్రించగలిగితే ఇక కేన్సర్ బారిన పడే సమస్యే ఉండదని, ఆ దిశగా చేసిన పరిశోధనలు విజయవంతం అయ్యాయని చెప్పారు.

### మహమ్మారిగా బ్రెస్ట్ కేన్సర్!

మన దేశంలోని మహిళల్లో రొమ్ము కేన్సర్ సర్వైకల్ కేన్సర్ కంటే శరవేగంగా పరుగులు తీస్తోందని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు చెప్పారు. 'రెండేళ్ల కిందట సర్వైకల్ కేన్సర్ ప్రథమ స్థానంలో ఉండేది. ఇప్పుడు రొమ్ము కేన్సర్ దాని స్థానాన్ని ఆక్రమించేసింది. అదే సమయంలో, సర్వైకల్ కేన్సర్లు ఇప్పుడు కొంతమేర తగ్గిపోయాయి. ప్రస్తుతం రోజుకు 200 మంది రొమ్ము కేన్సర్‌తోనే మరణిస్తున్నారు' అని తెలిపారు. మన దేశంలో బ్రెస్ట్ (రొమ్ము), సర్వైకల్ (గర్భాశయ ముఖద్వారం), కొలరెక్టల్ (పెద్దపేగులు), ఓరల్ (నోరు), లంగ్ (ఊపిరితిత్తుల) కేన్సర్లు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలో ఏటా 13 లక్షల కేన్సర్ కేసులు నమోదవుతున్నాయని, అయితే, వ్యాక్సిన్ల ద్వారా 95 శాతం కేన్సర్లను ముందుగానే నియంత్రించడానికి ఆస్కారం ఉందని వివరించారు. 'ప్రస్తుతం కాలేయ కేన్సర్లు బాగా పెరిగిపోతున్నాయి. మందు తాగడం, దీర్ఘకాలిక హెపటైటిస్ బి, హెపటైటిస్ సి కారణంగా కాలేయ కేన్సర్లు విస్తృతమవుతున్నాయి. కేన్సర్ కారకాలను త్వరగా గుర్తించి చికిత్సలు తీసుకుంటే ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా కాలేయ కేన్సర్లను ముందుగానే గుర్తించి చికిత్సలు తీసుకునే అవకాశం ఉంది. ఈ ప్రయత్నాలను మేం ఐదేళ్ల కిందటే అమెరికాలో ప్రారంభించాం. దాంతో, ఇప్పుడు అక్కడ కేన్సర్ అదుపులో ఉంది. ప్రస్తుతం నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ కూడా పెరుగుతోంది" అని ఆయన వివరించారు.

### ముదిరిన తర్వాతే..

మన దేశంలో కేన్సర్లను ముందుగా గుర్తించడం లేదని, వైద్యుల వద్దకు వచ్చేసరికే జబ్బు ముదిరిపోయి ప్రాణాపాయం కలుగుతోందని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు చెప్పారు. ముందుగానే గుర్తిస్తే 90 శాతం నివారించడానికి ఆస్కారముంటుందని తెలిపారు. 'కేన్సర్ వస్తే మరణమే శరణ్యం కాదు. దానిని నయం చేసే చికిత్స ఉంది. కానీ, చివర దశలో వైద్యుల వద్దకు వస్తున్నారు. దీంతో ప్రాణాపాయం తప్పడం లేదు' అని వివరించారు.

### ప్రభుత్వాలకు స్క్రీనింగ్, చికిత్స ప్రణాళిక

2020 నాటికి కేన్సర్లను తగ్గించే స్క్రీనింగ్, చికిత్స ప్రణాళికలను రెండు తెలుగు రాష్ట్రాల (ఏపీ, తెలంగాణ) ప్రభుత్వాలకు అందజేయనున్నట్లు నోరి దత్తాత్రేయుడు చెప్పారు. ప్రభుత్వాలతో కలిసి కేన్సర్లను తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. కొన్ని రకాల కేన్సర్ నివారణ ప్రణాళికలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి అందజేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం కేన్సర్‌కు అనేక దశల్లో చికిత్సలు జరుగుతున్నాయని, దాంతో, చాలామంది ముందుకు రావడం లేదని, దీనిని నివారించడానికి ఒకే ఒక దశలో సులువైన స్క్రీనింగ్, చికిత్సలు నిర్వహించే బృహత్తర ప్రణాళికలను తాము ప్రభుత్వం ముందు ఉంచబోతున్నామని వివరించారు. ఏడాదికి ఒకసారి ఈ చికిత్సలు తీసుకుంటే సరిపోతుందన్నారు. దీనిని పేద వర్గాలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నామన్నారు. కేన్సర్ చికిత్సలు పేద వారికి కూడా అందుబాటులోకి వస్తేనే జబ్బును అందరూ సత్వరం చికిత్సలు తీసుకునేందుకు ఆస్కారముందన్నారు. కేన్సర్ బాధితులను ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ వంటి పథకాలు రావాల్సిన అవసరముందని డాక్టర్ నోరి అభిప్రాయపడ్డారు.

# క్యాన్సర్‌కు బెదరొద్దు

- తొలిదశలో గుర్తిస్తే 90 శాతం నివారణ సాధ్యమే
- మధుమేహం, అధిక రక్తపోటు తరహాలో క్యాన్సర్‌కు మందులు!
- వాడుతూ జీవితకాలాన్ని పెంచుకోవచ్చు
- ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు

16లో

# 16 సెకన్లలో కాలేయ పరీక్షలు

## బయాప్సీతో పనే లేదు.. ఎంఆర్‌ఐ పరీక్షల్లో కొత్త అధ్యాయం

- తొలిసారిగా హైదరాబాద్‌లో బ్రాడ్‌బ్యాండ్ 1.5టి పరికరం..

సాక్షి, హైదరాబాద్: కేవలం 16 సెకన్లలో కాలేయానికి సంబంధించిన పరీక్షలన్నీ పూర్తి చేసి.. నిమిషం వ్యవధిలో ఫలితాలనిచ్చేసే కొత్త సాంకేతిక పరిజ్ఞానం మనకు అందుబాటులోకి వచ్చింది. జీఈ హెల్త్‌కేర్ సంస్థ బ్రాడ్ బ్యాండ్ 1.5టి పేరుతో రూపొందించిన ఎంఆర్‌ఐ పరికరాన్ని నగరానికి చెందిన విస్టా ఇమేజెస్ లేబొరేటరీ సంస్థ శుక్రవారం అందుబాటులోకి తెచ్చింది. ఈ పరికరం సాయంతో కాలేయానికి సంబంధించిన వైద్య పరీక్షలు 16 సెకన్లలోనే చేసుకోవచ్చు. ముఖ్యంగా ఫ్యాటీ లివర్(కాలేయం చుట్టూ పేరుకుపోయిన కొవ్వులు)ను గుర్తించి, మరింత లోతైన, సూక్ష్మమైన పరీక్షలు జరిపి విస్పష్టమైన ఫలితాలను రాబట్టుకోవచ్చు. ఇన్నాళ్లూ ఫ్యాటీ లివర్, లివర్ సిరోసిస్(మద్యం తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బతినడం) తదితర పరీక్షల్లో కచ్చితమైన ఫలితాలు రావాలంటే బయాప్సీ(లివర్‌ను కొద్దిగా కోసి, దాన్ని పరీక్షలకు పంపించడం) చేసేవారు. బయాప్సీ చేయడం వల్ల పలు దుష్ఫలితాలు ఎదురయ్యేవి. అయితే, ఈ కొత్త పరికరంతో ఆ ఇబ్బంది లేదు. జ్వరానికి వాడే థర్మామీటర్‌లో 102, 103 ఇలా నంబర్లు సూచించినట్టు.. కాలేయం చుట్టూ ఉన్న కొవ్వుల శాతాన్ని చెప్పగలదు. దేశంలో ఈ పరికరాన్ని తొలిసారిగా మీరట్‌లో నెలకొల్పామని, దక్షిణ భారతదేశంలో ఇదే తొలి పరికరమని జీఈ హెల్త్‌కేర్ ఇండియా-సౌత్ ఏసియా డైరెక్టర్ కార్తిక్ కుప్పుస్వామి తెలిపారు. దీన్ని దక్షిణ భారతదేశంలో తాము పరిచయం చేయడం గర్వంగా ఉందని విస్టా ఇమేజెస్ సీఈఓ గోపీకృష్ణ అన్నారు. ఎలాంటి దుష్ఫలితాల్లేకుండా రూపొందించిన ఈ పరికరం రోగులకు జరిపే వైద్య పరీక్షల్లో అద్భుత ఫలితాలనిస్తోందని విస్టా సంస్థ రేడియాలజిస్ట్ డా.వైఎస్ అరుణ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డా. కార్తిక్ కుప్పుస్వామి. చిత్రంలో గోపీకృష్ణ, విజయభాస్కర్, అరుణకుమార్‌రెడ్డి

### ఆ కొవ్వులతోనే ప్రమాదం

మద్యం సేవించే వారిలో కాలేయ సమస్యలు వస్తాయి. దీన్నే ఆల్కహాలిక్ లివర్ సిరోసిస్ అంటారు. ఇది ఏ దశలో ఉందో గుర్తించేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుంది. మరికొందరికి ఆల్కహాల్ తీసుకోకపోయినా కాలేయం చుట్టూ కొవ్వులు ఏళ్ల తరబడి అలాగే ఉంటాయి. ఇవి అత్యంత ప్రమాదకరం. వీటిని గుర్తించడం, ప్రమాదం ఎంత ఉందో తెలుసుకోవడం.. తద్వారా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయం.. ఈ ఎంఆర్‌ఐ పరీక్షల ద్వారా సులభంగా అర్థమవుతుంది. ఈ పరీక్షలకు రూ.6 వేలు ఖర్చవుతుంది.

– డా. విజయభాస్కర్, చీఫ్ రేడియాలజిస్ట్, విస్టా ఇమేజెస్

శనివారం 13 జులై 2013

# కాలేయంలో కొవ్వు శాతం పరీక్షకు.. డిజిటల్ బ్రాడ్‌బ్యాండ్ ఎంఆర్‌ఐ

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: కాలేయంలో పెరిగే కొవ్వు ఎంత శాతంలో ఉందో తెలుసుకొనేందుకు కొత్త విధానం అందుబాటులోకి వచ్చింది. విస్టా ఇమేజింగ్ మెడికల్ సెంటర్‌లో శుక్రవారం జీఈ హెల్త్‌కేర్‌తో కలిసి 'డిజిటల్ బ్రాడ్‌బ్యాండ్ ఎంఆర్‌ఐ సిస్టం' పేరుతో దీనిని ప్రారంభించారు. వివరాలను విస్టా ఇమేజింగ్ సీఈవో గోపీకృష్ణ పిడతల తెలిపారు. ఇప్పటివరకు కాలేయంలో ఉండే కొవ్వు శాతాన్ని తెలుసుకునేందుకు వినియోగించే పరీక్షలు ఫలితాన్ని కచ్చితంగా చెప్పలేవు. డిజిటల్ బ్రాండ్‌బ్యాండ్ 1.5టీ(16ఛానెల్) ద్వారా నిక్కచ్చిగా తెలుసుకొనే వీలుందన్నారు. కేవలం 16 సెకన్లలో ఈ పరీక్ష పూర్తవుతుందన్నారు. గుండెకు బైపాస్, స్టెంట్‌ల సమయంలో కండరాలు బలహీనంగా ఉన్నాయా లేక దృఢంగా ఉన్నాయా అనే అత్యాధునికమైన పరీక్షలను గుర్తించే వీలుందన్నారు. జీఈ సౌత్‌ఏషియా ఎంఆర్‌ఐ డైరక్టర్ డా. కార్తిక్ మాట్లాడుతూ ఇలాంటి పరీక్షల కోసం రూ. 5.5కోట్ల విలువైన యంత్రాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. రేడియాలజిస్ట్ డా. అరుణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.